ఆన్‌లైన్‌లోనే భవన నిర్మాణ అనుమతులు

● చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత



చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చుడా పరిధిలోని భవన నిర్మాణ అనుమతులను మాన్యువల్‌గా కాకుండా ఆన్‌లైన్ ద్వారానే ఇవ్వాలని చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత అన్నారు. చుడా కార్యాలయంలో భవన నిర్మాణం, లేఅవుట్ల అనుమతులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనధికార లే అవుట్లు, నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి నోటీసులు ఇవ్వడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులకు ఆదేశాలిచ్చారు. ఆన్‌లైన్ విధానంపై పంచాయతీ కార్యదర్శులు అప్‌డేట్ అవ్వాలన్నారు. చుడా ఉపాధ్యక్షులు విద్యాధరి, ప్రణాళిక అధికారి చంద్రమోహన్, కార్యదర్శులు తారకరామ, విక్రమ్, సాంబశివ పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో చిత్తూరు అభివృద్ధే లక్ష్యం

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

స్వతహాగా స్థిరాస్తి వ్యాపారి అయిన గురజాల జగన్మోహన్ రెండేళ్ల క్రితం రాజకీయాల్లో అడుగుపెట్టారు. తెలుగుదేశంలో చేరి చిత్తూరు సమస్యలను అధ్యయనం చేశారు.వాటి పరిష్కారానికి తన అజెండాను ప్రకటించి ఎన్నికల రణరంగంలోకి దూకారు.తనదైన శైలిలో అందరినీ కలుపుకుంటూ ముందుకెళ్లి ఎన్నికల పోరాటంలో ఘనవిజయం సాధించారు. తానిచ్చిన హామీల అమలుపై దృష్టి సారించిన ఆయన నిధుల కోసం, పనుల కోసం అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తున్నారు. చిత్తూరు ఎమ్మెల్యేగా జగన్మోహన్ తొలి ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టు......

- 6వ పేజీలో -





నిందితుల వివరాలు తెలియజేస్తున్న పోలీసులు

గంజాయి కేసులో భార్యాభర్తల అరెస్టు

నగరి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నగరి డీఎస్పీ కార్యాలయ ఆవరణలో డీఎస్పీ అజీజ్ మీడియాకు గురువారం వివరాలను తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో గంజాయిపై ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఏడు గంటలకు జరిగిన దాడుల్లో నగరి మండలంలోని ఓజీ కుప్పంలోని మారియమ్మ గుడి వద్ద గంజాయి విక్రయిస్తున్న అదే ప్రాంతానికి చెందిన గోగుల శామ్సన్ అనే రాజు(32), ఆయన భార్య ఊర్మిళ(32)లను నగరి సీఐ విక్రమ్ ఆధ్వర్యంలోని బృందం పట్టుకుంది. వీరి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేశారు. కాగా, శామ్సన్‌పై ఇదే పోలీస్‌స్టేషన్‌లో గతంలో రెండు గంజాయి కేసులు నమోదవగా, బెయిల్‌పై బయటకు వచ్చాడు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

టీటీడీ ఉద్యోగిపై వెంకటగిరి ఎమ్మెల్యే ఫైర్

మహాద్వారం గేటు తీసేందుకు నిరాకరించడంతో ఆగ్రహం




ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే

తిరుమల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయ మహాద్వారం వద్ద వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ టీటీడీ ఉద్యోగిపై విరుచుకుపడ్డారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకుని మహాద్వారం గుండా ఎమ్మెల్యే వెలుపలకు వచ్చారు. ఆయన వెనుక ఉన్న అనుచరులను అదే దారిలో బయటకు పంపేందుకు గేటు వద్ద విధుల్లోవున్న ఉద్యోగి నిరాకరించారు. తాను ఎమ్మెల్యేనని రామకృష్ణ చెప్పినప్పటికీ గేటు తీయలేదు. పుష్కరిణి వైపు ఉన్న మార్గం ద్వారా బయటకు వెళ్లాలని ఆ ఉద్యోగి సూచించారు. దీంతో ఎమ్మెల్యేకి, ఉద్యోగికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో ఆలయ అధికారులు జోక్యం చేసుకుని గేటు తెరిపించి వెలుపలకు పంపారు.

గంగన్న శిరస్సు ప్రాజెక్టుకు నిధులొచ్చేనా?


ఎమ్మెల్యే అమర్ చొరవతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు

రూ.30 కోట్ల వ్యయ అంచనాలతో పంపిన అధికారులు



గంగన్న శిరస్సు

పలమనేరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పలమనేరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కౌండిన్య రిజర్వాయర్‌తో ప్రజలకు ఏడాది పొడవునా తాగునీటి సరఫరా వీలు కాకపోవడంతో పదేళ్ల క్రితం రిజర్వాయర్‌కు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గంగన్న శిరస్సు జలపాతం నీటిని మళ్లించాలని నిర్ణయించారు.ఇందుకోసం కౌండిన్య రిజర్వాయర్‌కు ఒక అనుబంధ ప్రాజెక్టు నిరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించి దాదాపు 70 ఎకరాల స్థలాన్ని సేకరించారు. ఇందులో కొంత సెటిల్ మెంట్ భూమి, కొంత డీకేటీ భూములున్నాయి.ఇప్పటికే నష్టపరిహారం కొందరికి చెల్లించారు.అంతటితో ఆగిపోయిన ఈ ప్రాజెక్టు పనులపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దృష్టి పెట్టారు.అవసరమైన ప్రతిపాదనలను ఇరిగేషన్ అధికారులతో సిద్ధం చేయించడంతో పాటు అటవీశాఖ క్లియరెన్స్ తీసుకురావడం జరిగిందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.30 కోట్లు వ్యయం అవుతుందన్న అంచనాలతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత యుద్ధప్రాతిపదికన గంగన్న శిరస్సు ప్రాజెక్టు పూర్తిచేసి అక్కడి నుంచి కౌండిన్య రిజర్వాయర్‌కు నీటిని మళ్లించడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో 58 వేల మంది జనాభా వుండగా 13 వేలకు పైగా గృహాలున్నాయి. చేతి పంపులు దాదాపు 110 వరకు ఉండగా.. అందులో కేవలం మూడింట ఒకవంతు మాత్రమే పని చేస్తున్నాయి. రోజూ కనీసం 3.2 ఎంఎల్‌టీల నీటి సరఫరా కావాల్సి ఉండగా ప్రస్తుతం ఉన్న 88 బోర్ల నుంచి 2 ఎంఎల్‌టీల నీరు మాత్రమే సరఫరా అవుతోంది.గత ఏడాది వర్షాలు నామమాత్రంగా కురవగా ఈ ఏడాది జూన్ నెలలో వర్షాలు ప్రారంభం అయినా నామమాత్రంగానే కురిశాయి.చెరువులకు నీరు చేరని పరిస్థితి.ఇక వర్షాలు కురిసి కౌండిన్య నది ప్రవహిస్తే గాని రిజర్వాయర్ నిండే అవకాశాలు కనిపించడం లేదు.



కాలువపల్లి వద్ద వట్టిపోయిన కౌండిన్య రిజర్వాయర్

వట్టిపోయిన రిజర్వాయర్

పలమనేరుకు తాగునీటి కోసం మండలంలోని కాలువపల్లి వద్ద కౌండిన్య నదిపై నిర్మించిన రిజర్వాయర్ నిండితే దాదాపు రెండేళ్లపాటు తాగునీటికి ఇబ్బంది వుండదు.2022వ సంవత్సరంలో ఈ రిజర్వాయర్ నిండినా రెండేళ్లుగా వర్షాలు సరిగా కురవకపోవడంతో గత ఏడాది ఫిబ్రవరి నెలకే రిజర్వాయర్ పూర్తిగా వట్టిపోయింది. దీంతో పట్టణానికి తాగునీటి సరఫరా ఈ రిజర్వాయర్ నుంచి పూర్తిగా నిలిచిపోయింది.దీంతో మున్సిపల్ అధికారులు ఈ వేసవిలో ట్యాంకర్లతో తాగునీటిని సంపులకు నింపి సరఫరా చేస్తూ వస్తున్నారు.

50 మంది ఒప్పంద అధ్యాపకుల సర్వీసు పునరుద్ధరణ



అధ్యాపకులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జేసీ విద్యాధరి

చిత్తూరు సెంట్రల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల సర్వీసు రెన్యువల్‌పై గురువారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేసీ విద్యాధరి అధ్యక్షతన కౌన్సెలింగ్ జరిగింది. 2025-26 సంవత్సరానికిగాను జిల్లాలోని 50 మంది ఒప్పంద అధ్యాపకుల సర్వీసును పునరుద్ధరించారు. వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు నాగేంద్ర, మనోహర్, విజయేలురెడ్డి, వేణుగోపాల్, షణ్ముణం, చిదంబరం, శ్రీనివాస్, అన్నపూర్ణ, శారద తదితరులు పాల్గొన్నారు.

బదిలీల్లో జాప్యం : నిబంధనల ప్రకారం ఐదేళ్లు ఒకేచోట సర్వీసు పూర్తిచేసిన వారిని తప్పకుండా ఇతర కాలేజీలకు బదిలీ చేయాలి. ఈ ప్రక్రియలో జాప్యం జరిగినట్లు సమాచారం. ఏ కళాశాల అధ్యాపకులను అదే కళాశాలలో కొనసాగించేందుకు ప్రిన్సిపాళ్లు యత్నించినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో జేసీని కూడా తప్పుదారి పట్టించారనే విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల పలువురు అధ్యాపకులకు అన్యాయం జరిగిందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. జేసీ ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



చిత్తూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుల వద్ద కేసు వివరాలు రాసుకుంటున్న పోలీసులు

పుట్టిన రోజు వేడుకల్లో యువకుల ఆగడం

మహిళల పట్ల విజయానంద రెడ్డి అనుచరుల అనుచిత ప్రవర్తన

చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానంద రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఉద్రిక్తతకు దారితీశాయి.నగరంలోని గంగా కాలనీలో గురువారం రాత్రి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విజయానంద రెడ్డి అనుచరుడైన వైసీపీ కో-ఆప్షన్ సభ్యుడు ఆను తదితరులు వెళ్లారు.అక్కడ కేకును కట్ చేసి మహిళలపైకి విసరడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేకును మహిళలపై ఎందుకు విసరతారని అక్కడున్న ఓ మహిళ ప్రశ్నించింది. దీంతో ఆను అనుచరులు ఆ మహిళ పైకి దూసుకెళ్లడంతో పాటు నిలువరించడానికి వెళ్లిన ముగ్గురు యువకులపై దాడి చేసి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పెద్దది కాకుండా అదుపు చేశారు.ఆను అనుచరుల చేతిలో గాయపడిన రాజు, మరో ఇద్దరిని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.రాజు ఫిర్యాదు మేరకు దాడి చేసిన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కంఠయ్య తెలిపారు.ఈ లోపు ఆస్పత్రి సమీపంలో వున్న ఆను ఇంటి పైకి సుమారు పాతికమంది యువకులు దాడికి ప్రయత్నించారు.ఎక్కడి నుంచో వచ్చి తమ కాలనీలో కేక్ కట్ చేయడమే కాకుండా మహిళలపై కేక్ విసిరి.. దాడికి పాల్పడతారా అంటూ రాళ్లను ఆను ఇంటిపై విసిరారు.

తిరుపతిలో మరో ఫైవ్ స్టార్ హోటల్‌కు అనుమతి

తిరుపతి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న ఏపీ ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీలో శ్రీసిటీకి ప్రాధాన్యం లభించనుంది. అమరావతిలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఏపీ ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0 (2025-30)ని ఆమోదించారు. ఈ పాలసీలో భాగంగా శ్రీసిటీలో వ్యాపార వేగాన్ని పెంచడం, దేశంలోనూ, అలాగే ప్రపంచ స్థాయిలోనూ పెద్ద ఎత్తున పెట్టుబడులను, ఎలక్ట్రానిక్స్ భాగాల పర్యావరణ వ్యవస్థను ఉత్తేజితం చేయనుంది. దీనివల్ల శ్రీసిటీలో పెట్టుబడి పెట్టే ఎలక్ట్రానిక్ భాగాల తయారీ కంపెనీలు ముందస్తు ప్రోత్సాహకాలు, మ్యాచింగ్ ప్రోత్సాహకాలు, మధ్యంతర మద్దతు వంటివి ప్రభుత్వం నుంచీ పొందనున్నాయి. వీటన్నింటి వల్ల శ్రీసిటీలో ఎలక్ట్రానిక్స్ విడి భాగాల తయారీ పరిశ్రమలు మరిన్ని ఏర్పాటై ఉద్యోగాల కల్పనకు గణనీయంగా అవకాశాలు ఏర్పడనున్నాయి.

- నాయుడుపేట పారిశ్రామికవాడలో ఇప్పటికే రూ.1150 కోట్ల పెట్టుబడితో 1800 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన గ్రీన్ ల్యామ్ సంస్థ పరిశ్రమను విస్తరించే ప్రయత్నాల్లో వుంది. దీనికి కూడా ఈనెల 17న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో చేసిన సిఫారసులను మంత్రివర్గం ఆమోదించింది.
- ఇప్పటికే తిరుపతి, పరిసరాల్లో అనేక ఫైవ్ స్టార్ హోటళ్లు ఏర్పాటవుతున్న నేపథ్యంలో తాజాగా మరో సంస్థకు మంత్రివర్గం అనుమతిచ్చింది. బెంగళూరుకు చెందిన స్టార్టర్న్ ఎల్ఎల్‌పీ సంస్థ తిరుపతిలో ఫైవ్ స్టార్ హోటల్ ఏర్పాటుకు ముందుకు రాగా అవసరమైన భూమి, రాయితీలు ఇచ్చేందుకు మంత్రివర్గం అంగీకరించింది.



హతుడు రంగయ్య నాయుడు (ఫైల్‌ఫొటో)

మందలించాడని మట్టుబెట్టారు!

బాలుడితో కలసి మాజీ వైస్ ఎంపీపీని ఉరేసి చంపిన 18యేళ్ల యువకుడు

తవణంపల్లె,జూలై24(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి ఘర్షణ వల్లే తవణంపల్లె మాజీ వైస్ ఎంపీపీ, టీడీపీ నాయకుడు రంగయ్యనాయుడి హత్యచేసినట్లు తేలింది. ఈనెల 20వ తేదీన తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు తవణంపల్లె మండలంలోని తెల్లగుండ్లపల్లెలో నివాసం ఉంటున్న రంగయ్యనాయుడి కాళ్లు, చేతులను తాళ్లతో కట్టేసి.. ఇంటి ముందున్న ట్రాక్టర్ షెడ్డుకు ఉరేసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఎస్పీ ఆదేశాలతో చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించాయి. వివరాలిలా.. తవణంపల్లె మండలంలోని తెల్లగుండ్లపల్లె పంచాయతీ దిగువతోటరాగనపల్లెకు చెందిన భాస్కర్ కుమారుడు మనుపాటి బాలాజి(18) తమ్ముడు చెడు మార్గంలో వెళుతున్నాడని ఈనెల 19వ తేదీన రంగయ్యనాయుడు మందలించి, చేయి చేసుకున్నాడు. ఈ విషయం బాలాజీకి తెలియడంతో అదేరోజున మాజీ వైస్ ఎంపీపీతో చిన్నపాటి ఘర్షణకు దిగి ఆ తర్వాత వెళ్లిపోయాడు. ఎలాగైనా రంగయ్యనాయుడిని హత్య చేయాలని నిర్ణయించుకుని ఆరోజు రాత్రంతా ఆయన ఇంటికి సమీపంలో తన స్నేహితుడైన ఓ బాలుడితో కలిసి బాలాజి కాపు కాశాడు. 20వ తేదీ తెల్లవారు జామున ఇంటి బయటకు వచ్చిన మాజీ వైస్ ఎంపీపీపై దాడి చేసి, పిడిగుద్దులు గుద్దాడు. కిందపడ్డ ఆయన్ను తన స్నేహితుడి సాయంతో తాడుతో కట్టేసి ట్రాక్టర్ షెడ్డుకు ఉరేసి చంపేశాడు. తర్వాత అక్కడినుంచి ఇద్దరూ వెళ్లిపోయారు. సంఘటన స్థలంలో లభించిన వేలిముద్రల ఆధారంగా నిందితులను పోలీసులు గుర్తించారు. గురువారం తిరుపతి- బెంగళూరు జాతీయ రహదారిపై ఐరాల మండలం బొమ్మసముద్రం బ్రిడ్జి వద్ద ఉండగా ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బాలాజీని అరెస్టు చేసి, బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించారు.

రాజకీయ ఒత్తిళ్లకు తలవంచొద్దు

రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచన



రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరుకలెక్టరేట్,జూలై24(ఆంధ్రజ్యోతి): 'రాజకీయ ఒత్తిళ్లకు తలవంచొద్దు.. ఉద్యోగ ధర్మాన్ని విస్మరించొద్దు' అని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో పుంగనూరు, పలమనేరు మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో డీఆర్వో మోహన్‌కుమార్‌తో కలిసి సమీక్షించారు. రెవెన్యూ సిబ్బందిపై దాడులు జరిగితే, అటువంటి సంఘటనలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూశాఖ పనితీరుపై ప్రజాభిప్రాయసేకరణ జరుగుతున్నదని, ఎక్కడైనా అవినీతి జరిగినట్లు తేలితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా.. అవినీతికి తావు లేకుండా పనిచేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉంటే ప్రజాసమస్యలను త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని చెప్పారు. సరైన కారణం ఉంటేనే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్)కు పంపాలన్నారు. ప్రతి అర్జీని గరిష్ఠంగా ఐదురోజుల్లోగా పరిష్కరించాలని, లేకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం చిత్తూరులో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు సగటున 400అర్జీలు అందుతుండగా,వాటిలో 300వరకు రెవెన్యూ, రీసర్వే అంశాలకు సంబంధించినవే ఉంటున్నాయని తెలిపారు. తమ సమస్యలు విన్నవించడానికి ప్రతిమూడో శనివారం సాయంత్రం ఐదు గంటల తర్వాత డీఆర్వోను రెవెన్యూ సిబ్బంది సంప్రదించవచ్చన్నారు. పలమనేరు ఆర్డీవో భవాని పాల్గొన్నారు.



ఆగమోక్తంగా ధ్వజావరోహణం

శ్రీకాళహస్తి, జూలై 24: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన వళ్లీ దేవసేన సమేత కుమారస్వామి ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆగమోక్తంగా ధ్వజావరోహణ కార్యక్రమం జరిగింది. ఆలయంలోని చెంగల్వరాయ సన్నిధి వద్ద స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ధ్వజావరోహణ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా, అంతకుముందు వసంతోత్సవం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముక్కంటి ఆలయంలోని వసంత మండపం వద్ద ఈ వేడుకను నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లు కేడిగ వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. శుక్రవారం రాత్రి పల్లకీసేవ జరగనుంది.

ధ్వజావరోహణం పూజలు చేస్తున్న వేదపండితులు

బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న మహారథం

తిరుమలలో సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 2 వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలయ్యాయి. శ్రీవారి మహారథం(చెక్కతేరు)ను సిద్ధం చేసే పనులు సాగుతున్నాయి. మరోవైపు ఆలయ మహద్వారం గేట్లను వివిధ రసాయనాలతో శుద్ధి చేస్తున్నారు. ఇక పుష్కరిణి మరమ్మతు పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



చెక్క తేరును సిద్ధం చేస్తున్న సిబ్బంది

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని రెండు షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.4.55 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 80,130

తలనీలాలు సమర్పించినవారు: 26,786



కథనం, ఇంటర్వ్యూ : చిత్తూరు, ఆంధ్రజ్యోతి

సొంతూరు వదిలి 20 ఏళ్ల ముందు బెంగళూరుకు వెళ్లిపోయిన ఆయన అక్కడ వ్యాపారవేత్తగా ఎదిగారు. అన్నిరకాల హంగూ ఆర్భాటాలు చూసేశాక ఆయనకు సొంతూరు గుర్తొచ్చింది. తాను అభిమానించే పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించి సొంత గడ్డకు సేవ చేయాలనుకున్నారు. అనేకరకాల సేవా, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరయ్యారు. అధిష్ఠానం దృష్టిలో పడి టికెట్ దక్కించుకున్నారు. మూడు నెలల కాల వ్యవధిలోనే తనదైన ప్రచారంతో మంచి మెజారిటీతో గెలుపొందారు.చిత్తూరు అభివృద్ధిపై తనదైన ముద్ర ఉండాలని తపిస్తున్నారు. తొలి ఏడాదిలో నియోజకవర్గం కోసం ఆయన చేసిన అభివృద్ధి, మలి ఏడాదికి పెట్టుకున్న లక్ష్యాల గురించిన సమాహారమిది.



ప్రోగ్రెస్ రిపోర్ట్

జరిగిన పనులు

- రూ.5.80 కోట్ల మున్సిపల్ ఫండ్స్‌తో చిత్తూరులో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, బోర్ల తవ్వకం
- రూ.7.18 కోట్ల ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా నిర్వహణ
- రూ.4.58 కోట్లతో అమృత్ స్కీమ్ 2.0 కింద అడవిపల్లె రిజర్వాయర్ నుంచి చిత్తూరుకు పైపులైన్ల అమరిక
- రూ.4.20 కోట్లతో ఫారెస్టు రోడ్డు రెండు వరుసలుగా అభివృద్ధి
- చిత్తూరు రూరల్‌లోని 17 పంచాయతీల్లో రూ.7.08 కోట్లతో సీసీ రోడ్లు, రూ.3.26 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం
- గుడిపాలలోని 27 పంచాయతీల్లో రూ.10 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- రూ.4 కోట్లతో గుడిపాల పంచాయతీ వై జంక్షన్ నుంచి తమిళనాడు సరిహద్దు వరకు సీసీ, బీటీ రోడ్డు అభివృద్ధి
- రూ.2.25 కోట్ల నాబార్డు నిధులతో రామాపురం- సింగారపేట నడుమ 2.25 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం.



నాడు / నేడు

గుడిపాల వద్ద చిత్తూరు - వేలూరు ప్రధాన రోడ్డు అభివృద్ధి చేయకముందు... చేశాక..

రెండో ఏడాది లక్ష్యాలు

- కట్టమంచి వై జంక్షన్ నుంచి సాంబయ్య కండ్రిగ వరకు రోడ్డు అభివృద్ధి
- చిత్తూరులో సంతపేట నుంచి మురకంబట్టు వరకు రోడ్డు విస్తరణ.తొలి ఏడాది వెంకసా కళ్యాణమండపం నుంచి గాంధీ బొమ్మ వరకు, రెండో ఏడాది గాంధీ సర్కిల్ నుంచి ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు... అక్కడి నుంచి గిరింపేట వరకు మరో దశలో విస్తరణ పనులు
- పలమనేరు రోడ్డును ఎమ్మెస్సార్ సర్కిల్ నుంచి ఇరువారం వరకు విస్తరించి, లైటింగ్ ఏర్పాటు
- కాజూరు చెరువు అభివృద్ధి
- గంగినేని చెరువు కట్టను బలపరచి, వాటర్ రీసైక్లింగ్
- గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లో చెరువులబ్యూటిఫికేషన్.

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

పరిశ్రమలు వస్తున్నాయ్

- శరవేగంగా అడవిపల్లె రిజర్వాయర్ నుంచి పైపులైను పనులు
- హైరోడ్డుతో పాటు పుత్తూరు, పలమనేరు రోడ్ల విస్తరణ
- యూనివర్శిటీ, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు పక్కా

● పరిశ్రమల ఏర్పాటు హామీ గుర్తుంది

పరిశ్రమల్ని ఏర్పాటుచేసి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని చెప్పిన హామీ గుర్తుంది. రెండో ఏడాది కచ్చితంగా దీన్ని అమలు చేస్తా. ఇప్పటికే చీలాపల్లె సీఎంసీ ఎదురుగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు 25 ఎకరాల్ని గుర్తించాం. భారత్ బయోటెక్ కంపెనీ వారితో చర్చిస్తున్నాం. ఇక్కడ సుమారు 5 వేల మందికి ఉపాధి లభిస్తుంది. న్యూట్రిన్ ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా 2 వేల మందికి, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి కల్పించనున్నాం. అమూల్‌లో ఇప్పటికే వంద మందికి ఉపాధి దక్కింది. భవిష్యత్తులో ఇక్కడ మరో 400 మందికి ఉపాధి లభించనుంది.



పూతలపట్టు వద్ద అడవిపల్లె రిజర్వాయర్ పైపులైను పనులు

ఎమ్మెల్యే గారూ ఇవీ మీరిచ్చిన హామీలే..

- జిల్లా కేంద్రంలో యూనివర్శిటీ, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు
- ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు
- గుడిపాలలో గార్మెంట్స్, షూ కంపెనీలు ఏర్పాటు
- మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా చిత్తూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి
- తేనెబండ నుంచి తోటపాళ్యం వరకు నీవానదికి ఇరువైపులా ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో రక్షణ గోడ నిర్మాణం.



నాడు / నేడు

చిత్తూరు నగరంలో ఫారెస్టు రోడ్డు

డబుల్ లైన్‌గా విస్తరించాక..

ప్రజల ప్రశ్నలు - ఎమ్మెల్యే జవాబులు



? చిత్తూరులో యూనివర్శిటీ, కేవీ ఏర్పాటు చేస్తామన్నారు

- గోపి, సంతపేట

! యూనివర్శిటీ ఏర్పాటులో భాగంగానే పీవీకేఎన్ కాలేజీలో అన్ని వసతులు కల్పించి న్యాక్ ఏ గ్రేడ్ తెప్పించాం. వసతుల కల్పనకు సొంత నిధులు కూడా ఖర్చు చేశా. ఏ గ్రేడ్ రావడంతో వర్శిటీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్లైంది. అలాగే సంతపేటలోని హైస్కూల్‌కు చెందిన స్థలంలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు చేయనున్నాం.

- ఎమ్మెల్యే జగన్మోహన్



? చిత్తూరులో ఇరుకు రోడ్ల విస్తరణ ఎప్పుడు?

- సత్య చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యుడు

! హైరోడ్డు విస్తరణలో భాగంగా ఇప్పటికే కోర్టు వంటి ప్రభుత్వ ఆస్తుల్ని స్వాధీనం చేసుకున్నాం. ఆక్రమణల్నీ తొలగించేశాం. ప్రైవేటు వ్యక్తుల్ని టీడీఆర్ బాండ్లకు ఒప్పించి విడతల వారీగా స్వాధీనం చేసుకుంటున్నాం. పుత్తూరు రోడ్డును కూడా విస్తరించే క్రమంలో కలెక్టర్ బంగ్లా ప్రహరీ 20 అడుగుల లోపలికి మారుస్తున్నాం.

- ఎమ్మెల్యే జగన్మోహన్



? నగరంలోని నీవా నదికి రక్షణ గోడ నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. గతంలో చాలాసార్లు వరదలు వచ్చినప్పుడు చుట్టుపక్కల ప్రాంతాల్లోని నీళ్లు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఈ హామీ ఎప్పుడు అమలు చేస్తారు?

- పూల మురళి, కన్నయ్యనాయుడు కాలనీ

! నీవా నదికి రక్షణ గోడ నిర్మించే హామీకి కట్టుబడి ఉన్నా. ఈ ఏడాది కచ్చితంగా పనులు మొదలు పెడతాం. ఇప్పటికే నది క్లీన్ చేశాం. రక్షణ గోడ పనుల్ని కచ్చితంగా ప్రారంభిస్తాం.

- ఎమ్మెల్యే జగన్మోహన్



డాక్టర్ నంబెరుమాళ్‌సామి

అరవింద్ ఐ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ నంబెరుమాళ్‌సామి కన్నుమూత

చెన్నై, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మదురైకి చెందిన అరవింద్ ఐ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ పి.నంబెరుమాళ్‌సామి గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. తేని జిల్లాలో 1940లో జన్మించిన నంబెరుమాళ్‌సామి మదురై మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో నేత్రవైద్య విద్యనభ్యసించారు. ఆ తర్వాత స్వదేశానికి వచ్చి కంటి వైద్యనిపుణుడిగా తన సేవలను ప్రారంభించి, అరవింద్ ఐ హాస్పిటల్స్‌ను నెలకొల్పారు. లక్షలాదిమంది పేదలకు ఉచితంగా చికిత్స అందించారు. నేత్రవైద్యంలో అందించిన విశిష్ట సేవలకు గాను 2007లో డాక్టర్ నంబెరుమాళ్‌సామికి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. డాక్టర్ నంబెరుమాళ్‌సామి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, డాక్టర్ అగర్వాల్ గ్రూప్ ఆఫ్ ఐ హాస్పిటల్స్ ఛైర్మన్ అమర్ అగర్వాల్, రాజన్ ఐ కేర్ హాస్పిటల్ ఛైర్మన్ మోహన్‌రాజన్ వేర్వేరు ప్రకటనలలో సంతాపం ప్రకటించారు.

భార్యపై అనుమానంతో ఫీల్డ్ అసిస్టెంట్ ఇంటికి నిప్పు

రేణిగుంట జూలై 24 (ఆంధ్రజ్యోతి): భార్యపై అనుమానంతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను హత్య చేయాలని భావించాడు. బంధువులతో కలిసి గురువారం తెల్లవారుజామున దొడ్లమిట్టలోని అతడి ఇంటికి నిప్పు పెట్టారు. ఇంట్లో ఉన్న నవీన్ అప్రమత్తం కావడంతో బయటపడ్డారు. సీఐ జయచంద్ర తెలిపిన ప్రకారం.. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్టలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద స్థానికంగా 200 మంది కూలీలు పని చేస్తున్నారు. వీరిలో ఒక మహిళతో నవీన్‌కు వివాహేతర సంబంధం ఉందని ఆమె భర్తకు అనుమానం. దీంతో అతడు నవీన్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 2 గంటలకు తన అన్న, అక్కతో కలిసి ఆ మహిళ భర్త రామాంజనేయులు.. నవీన్‌ను సజీవంగా దహనం చేసేందుకు అతడి ఇంటి చుట్టూ పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఇంటికి మంటలు అంటుకోవడంతో నిద్రలో ఉన్న నవీన్ తేరుకొని బయటకు వచ్చి కేకలు వేయడంతో స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఏసీ, ఇంట్లోని ముఖ్యమైన పరికరాలు కాలిపోగా, 70 శాతం ఇల్లు దగ్ధమైందని సీఐ తెలిపారు. బాధితుడు నవీన్ ఫిర్యాదు మేరకు రామాంజనేయులు, ఆదినారాయణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



డీవీజీ శంకర్రావు - శంకర్ జీవాల్ - రఘు

తిరుమల, జూలై24(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డీవీజీ శంకర్రావు, తమిళనాడు డీజీపీ శంకర్ జీవాల్, సినీనటుడు రఘు ఉన్నారు.

శ్రీసిటీలో నైట్రోజన్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు

● నోవా ఎయిర్‌తో ఒప్పందం

సత్యవేడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా నోవా ఎయిర్ టెక్నాలజీస్‌తో యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు నోవా ఎయిర్ సంస్థ సొంతంగా పైప్‌లైన్ వ్యవస్థ, ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ చేపట్టనుంది. శ్రీసిటీలో పారిశ్రామిక అవసరాలకు అంతరాయం లేకుండా దశలవారీగా ఈ ప్రాజెక్టు అమలుకానుంది. శ్రీసిటీని పారిశ్రామిక మౌళిక సదుపాయాలకు ఉత్తమ నమూనాగా మార్చే ప్రయాణంలో నోవా ఎయిర్‌తో భాగస్వామ్యం మరో ముందడుగుగా శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందించాలన్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు. ఈ ఒప్పందం పట్ల నోవా ఎయిర్ టెక్నాలజీస్ ఎండీ అండ్ సీఈవో గజానన్ సబార్ సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలోని సెజ్‌లకు పరిమితమైన యుటిలిటీ పైప్‌లైన్ నెట్‌వర్క్ సదుపాయం భారతదేశంలో ఈ తరహా చొరవ ఇదే ప్రథమం కావచ్చని వ్యాఖ్యానించారు.

28, 29 తేదీల్లో అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

తిరుపతి అర్బన్, జూలై 24: తిరుపతి రూరల్ తుమ్మలగుంట మైదానంలో 28, 29 తేదీల్లో బాలబాలికల అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రాబర్ట్ ఓ ప్రకటనలో తెలిపారు. '28న అండర్ 14, 16 బాలబాలికలకు, 29న అండర్ 8, 20 బాలబాలికలకు ఎంపిక పోటీలు ఉంటాయి. వీటిలో ఎంపికైన వారు వచ్చేనెల 9నుంచి 11వరకు జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. ఆసక్తిగల క్రీడాకారులు ధ్రువీకరణ పత్రం, ఆధార్ తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 86868 67079 నెంబరులో సంప్రదించాలి' అని ఆ ప్రకటనలో కోరారు.

టీటీడీలో అంటరానితనం బాగా కనిపిస్తోంది

● అన్యమతం పేరుతో దళితులను ఇబ్బంది పెడుతున్నారు ● కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

చిత్తూరు రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): టీటీడీలో అంటరానితనం బాగా కనిపిస్తోందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపించారు. చిత్తూరులోని గాంధీ విగ్రహం ఎదుట గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో టీటీడీలో ఉన్నతాధికారులుగా దళితులు పనిచేశారన్నారు. ఇప్పుడు కనీసం ఒక్కరు కూడా కనిపించడం లేదని విమర్శించారు. కొండపైన వందలాది అంగళ్లలో ఒక్క ఎస్సీ, ఓబీసీ లేకపోవడం గమనార్హమన్నారు.ఇటీవల టీటీడీలో అన్యమతం పేరుతో దళితులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను మూసివేసి, మధ్యాహ్న భోజనం నిలిపివేసి పేద విద్యార్థులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు.బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ 11 ఏళ్లలో రూ.14.5 లక్షల కోట్ల దాకా బ్యాంకు రుణాలను మాఫీ చేసిందని, అయితే లబ్ధిదారులందరూ కోటీశ్వరులేనని తెలిపారు. మాఫీ అయిన రుణాల్లో సుమారు రూ.లక్ష కోట్లు బీజేపీ వసూలు చేసుకుందని ఆరోపించారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు చిత్తూరు జిల్లా వాసి అయినా చిత్తూరును అభివృద్ధి చేయలేదన్నారు.



చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న చింతా మోహన్ తదితరులు

● సమీక్షలు- సమావేశాలు

వసతి గృహాల్లో మరమ్మతులు చేపట్టండి

తిరుపతి(కలెక్టరేట్), జులై 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టి, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన అధికారులతో సమావేశమయ్యారు. సాధ్యమైనంత త్వరగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి, బీసీ, గిరిజన జిల్లా సంక్షేమాధికారులు భరత్‌కుమార్‌రెడ్డి, రాజా సోము, మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్తలు రేష్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్


2029 నాటికి వందశాతం అక్షరాస్యత

జిల్లాలో 'ఉల్లాస్- అక్షరాంధ్ర' కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేస్తూ 2029 నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి గురువారం ఆయన జిల్లా అధికారులతో వర్చువల్‌గా సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 12,085 మంది వయోజనులను లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమం విజయవంతమైందని గుర్తుచేశారు. అదేవిధంగా ఈ ఏడాది 88,687మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని బోధన తరగతులు నిర్వహించాలన్నారు. 15-59 ఏళ్ల వారికి చదవడం, రాయడం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. దీనికోసం ఆగస్టు 7న అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించాలని వయోజనవిద్యాశాఖ అధికారి మహమ్మద్ అజాద్‌ను ఆదేశించారు. వయోజనశాఖ నోడల్ అధికారి ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, మెప్మా పీడీ రవీంద్ర, డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, డీఈవో కేవీఎన్ కుమార్, ఐసీడీఎస్ పీడీ వసంత బాయి తదితరులు పాల్గొన్నారు.


● రాష్ట్ర సెంట్రల్ వర్సిటీ పాఠ్యాంశంగా

'పల్లిపట్టు' రచన యాలైపూడ్సింది

సత్యవేడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన కవి పల్లిపట్టు నాగరాజు రచించిన 'యాలైపూడ్సింది' కవితా సంపుటికి అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎంఏ తెలుగు ఆధునిక కవిత్వ విభాగంలో తెలుగు విద్యార్థులకు రెండవ సెమిస్టర్‌లో 'యాలైపూడ్సింది' కవితా సంపుటిని పాఠ్యాంశంగా చేర్చారు. సత్యవేడు మండలం రంగనాథపురం గ్రామానికి చెందిన పల్లిపట్టు నాగరాజు రాసిన కవితల సంపుటి 'యాలైపూడ్సింది'కి 2022లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది. సమకాలీన వాస్తవికతను ప్రతిబింబిస్తూ, రాయలసీమ గ్రామీణ మాండలికంలో రాసిన 52 కవితల సంపుటి నాగరాజు తొలి రచన కావడం విశేషం. దళిత, బహుజన, గిరిజన కుటుంబాల జీవనశైలిలోని సౌందర్యాన్ని, శ్రామిక తత్వాన్ని, అట్టడుగు బతుకుల అగచాట్లను ఈయన కవితలుగా రాశారు. ఈ పుస్తకం ఉమ్మడిశెట్టి సాహిత్య అవార్డు వంటి ఎనిమిది అవార్డులను పొందింది. పల్లిపట్టు నాగరాజు ప్రస్తుతం వరదయ్యపాళెం జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.



పల్లిపట్టు నాగరాజు



రాయలసీమకు దక్కిన గౌరవం

యాలైపూడ్సింది కవితా సంపుటిని ఎంఏ విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టడం చాలా సంతోషంగా, గౌరవంగా ఉందని పల్లిపట్టు నాగరాజు అన్నారు. ఇది అట్టడుగు కుటుంబాల, గ్రామీణ జీవితాలకు, వారి భాషకు ముఖ్యంగా రాయలసీమ మాండలికానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు.

డ్రాపౌట్స్‌ను పాఠశాలలకు రప్పించండి

విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సూచన



జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): 'ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నా డ్రాపౌట్స్ పెరగడం ఆందోళన కల్గిస్తోంది. ఇటువంటి వారిని గుర్తించి పాఠశాలలకు రప్పించాలి' అని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ ఉపాధ్యాయులతో సమీక్షించారు. పాఠశాలల్లో ఎక్కువసేపు విద్యార్థులతో గడిపితే వారి మానసిక పరిస్థితి తెలుస్తుందని ఉపాధ్యాయులకు చెప్పారు. డ్రాపౌట్స్ విద్యార్థులను దత్తత తీసుకుని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు రప్పించేలా చూడాలన్నారు. క్లస్టర్ హెడ్‌మాస్టర్లు ప్రతి పాఠశాలనూ పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలో 4,447 మంది విద్యార్థులు డ్రాపౌట్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డీఈవో వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణ, సంబంధిత అధికారులు హెడ్‌మాస్టర్లు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై ఔట్‌సోర్సింగ్ కార్మికుల హర్షం



కూటమి నేతల చిత్రాలున్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కార్మికులు, నేతలు

చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచాలని 25 ఏళ్లుగా పోరాటం చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల కోరికను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘ నేతలు గురువారం నగరపాలక కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చిత్రాలున్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. నగరపాలక, పురపాలక, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న 28 వివిధ రకాల కార్మికులకు రూ.3,500 పెంచుతూ ప్రభుత్వం జీవో 124ను విడుదల చేయడం హర్షణీయమన్నారు. తమ కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే కొన్నిరోజుల పాటు వీధిలైట్లు, ఇతర సౌకర్యాలను పాక్షికంగా నిలుపుదల చేశామన్నారు. వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. అనంతరం కమిషనర్ నరసింహ ప్రసాద్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి రామ్మూర్తి, నగర అధ్యక్షుడు శరవణ, నేతలు శివకుమార్, శివప్రసాద్, డియా, హరికృష్ణ, గోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

రేపు కేంద్ర సాధికార కమిటీ సభ్యుడి రాక

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సాధికార కమిటీ సభ్యుడు చంద్రప్రకాష్ గోయల్ శని, ఆదివారాల్లో జిల్లాలో పర్యటించడానికి వస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తిరుపతి మీదుగా బయల్దేరి మధ్యాహ్నం ఒంటి గంటకు చిత్తూరుకు చేరుకుంటారు. పలమనేరు, టేకుమంద రిజర్వ్ ఫారెస్టుల మీదుగా బెంగళూరు - చెన్నై (గ్రీన్‌ఫీల్డ్) ఎక్స్‌ప్రెస్ హైవే ఫేస్-2 నిర్మాణం విషయమై ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో చర్చిస్తారు. బెంగళూరు - చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే ప్రతిపాదనలో భాగంగా కౌండిన్య వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలో వచ్చే అటవీయేతర విస్తరణ తదితర అంశాలను చర్చిస్తారు. రాత్రి చిత్తూరులో విడిది చేస్తారు. ఆదివారం ఉదయం చిత్తూరు నుంచి రోడ్డుమార్గాన బయల్దేరి తిరుపతికి వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

27న స్లో మోటర్ సైక్లింగ్ రైడింగ్

చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మోటారు వాహనాలను నడిపేవారిలో సహనం, బ్యాలెన్సింగ్ చేసే సామర్థ్యాన్ని పెంపొందించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ సీఐ నిత్యబాబు తెలిపారు. ఇందు కోసం ఈనెల 27వ తేదీన వంద మీటర్ల స్లో మోటార్ సైకిల్ రైడింగ్ పోటీలను స్థానిక సాయుధ దళం కార్యాలయ మైదానంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు 18 ఏళ్ల నిండి డ్రైవింగ్ లైసెన్సు కల్గిన స్త్రీ, పురుషులు అర్హులన్నారు.

పూడ్చేసిన ఫార్మా ఉద్యోగి మృతదేహానికి 3నెలల తర్వాత పోస్టుమార్టం

పెనుమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పూడ్చిపెట్టేసిన ఓ ఫార్మా ఉద్యోగి మృతదేహానికి మూడు నెలల తర్వాత పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటన పెనుమూరు మండలంలోని గొడుగుమానుపల్లెలో జరిగింది. స్థానిక దళితవాడకు చెందిన రాజశేఖర్(27) బెంగళూరులోని ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ మూడు నెలల క్రితం ఎస్‌ఆర్‌పురం మండలం మర్రిపల్లె గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై వస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆ తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పుడు ఆయన మృతదేహానికి పోస్టుమార్టం చేయకనే అంత్యక్రియలు చేసేశారు. ఆయనకు సంబంధించిన పీఎఫ్, ఇన్సూరెన్స్ క్లైమ్ కోసం కుటుంబీకుల ఫిర్యాదుతో తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఎస్‌ఆర్‌పురం ఎస్‌ఐ సుమన్, కార్వేటినగరం సీఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిర్వహించాక మళ్లీ పూడ్చిపెట్టారు.

రేపు ద్రావిడ స్నేహ దినోత్సవం

కుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో ఈనెల 26వ తేదీన ద్రావిడ స్నేహ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ద్రావిడ సిటీ మూవ్‌మెంట్ అధ్యక్షుడు అభి గౌడ తెలిపారు. ద్రావిడులకు కొన్నివేల సంవత్సరాల నాగరికత, చరిత్ర ఉందన్నారు. ఆ ఘనమైన వారసత్వాన్ని తలచుకుంటూ తెలుగు భాషతోపాటు ఇతర ద్రావిడ భాషలైన కన్నడం, తమిళం, మలయాళం భాషలు మాట్లాడే ప్రజలంతా ఏకం కావాలని కోరారు. సమస్యలు, నాగరికత, చరిత్ర గురించి చర్చించుకోవడానికి ద్రావిడ భాషా దినోత్సవం రోజున అందరూ కుప్పంలో కలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈనెల 26న మధ్యాహ్నం 12గంటలకు కుప్పం రైల్వేస్టేషన్ నుంచి ద్రావిడ విశ్వవిద్యాలయం వరకు నిర్వహించే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

శుభాల శ్రావణం నేటి నుంచి ప్రారంభం

శుభాల శ్రావణం వచ్చేసింది. ముహూర్తాలు తీసుకొచ్చింది. శుక్రవారం మొదలయ్యే శ్రావణ మాసంతో పెళ్లిబాజాలు మోగనున్నాయి.

తడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీ నారాయణులకు ప్రీతికరమైన శ్రావణమాసం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెలలో చేసే పూజలు అత్యంత విశిష్టమైనవని హిందువుల నమ్మకం. శివకేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శనివారం ఇలా ఈ నెలలో ప్రతి రోజూ విశిష్టత గలవే. అందుకనే ఈ నెలను ఆధ్యాత్మిక మాసమని అంటారు. శ్రావణమాసం మహిళలకు ఎంతో పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలలో ఎక్కువగా ఈనెలలోనే ఉంటాయి.

పండుగలకు 'నెల'వు

శ్రావణ మాసంలో అనేక పండుగలు వస్తున్నాయి. ఈ నెల 25న తొలి శుక్రవారం, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం, 9న రాఖీ, జంధ్యాల పౌర్ణమి వేడుకలు, 16న శ్రీకృష్ణాష్టమి వంటి ముఖ్యమైన పండుగలున్నాయి. 22న ఐదో శుక్రవారంతో శ్రావణ మాసం ముగుస్తుంది. శ్రావణం పూర్తయిన వెంటనే బాద్రపద మాసంలో 27న వినాయక చవితి వస్తుంది.

పెళ్లిళ్ల సీజన్

మే నెలతో ముహూర్తాలు ముగియడంతో వివాహాలు, శుభ కార్యాలయాలకు విరామం వచ్చింది. ఇక, శ్రావణ మాసం మొదలుతో పెళ్లిళ్ల సీజన్ వచ్చేసినట్లే. పట్టణాలతో పాటు పల్లెల్లోనూ కల్యాణ మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఇక, గృహ ప్రవేశాలు, గృహ నిర్మాణానికి భూమిపూజ, నామకరణం వంటి అనేక శుభకార్యాలూ జరగనున్నాయి.

నెలవారీ ముహూర్తాలు

జూలై: 26, 30, 31 తేదీలు.
ఆగస్టు: 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17.
సెప్టెంబరు: 24, 26, 27, 28.
అక్టోబరు: 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22, 24, 29, 30, 31.
నవంబరు: 1, 2, 7, 8, 12, 13 15, 22, 23, 26, 27, 28, 30.

- డిసెంబరు 8 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 6వ తేది వరకు దాదాపు రెండు నెలలపాటు ముహూర్తాలు లేవని పండితులు చెబుతున్నారు.



గౌరీదేవి, మహావిష్ణువు

2లోపు సారా రహిత జిల్లాగా చిత్తూరును మార్చడమే లక్ష్యం

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



మీడియాతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

నగరి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరును వచ్చేనెల రెండో తేదీలోపు సారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ తెలిపారు. నగరి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఐదు గంటలకు జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. తిరుపతి జిల్లాను ఇదివరకే సారా రహిత జిల్లాగా తిరుపతి కలెక్టర్ ప్రకటించారన్నారు. నేడు ఒక్క సారా కేసు కూడా ఆజిల్లాలో లేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. చిత్తూరు జిల్లాను సారారహితంగా మార్చడానికి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 52 సారా తయారీ గ్రామాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇందులో 35 గ్రామాల మండల, గ్రామ కమిటీల ద్వారా సారా నిరోధక చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయన మాటల్లోనే.. 'నవోదయం-2లో భాగంగా జిల్లాలో 148 కేసులు నమోదు చేసి 185 మందిని అరెస్టు చేశాం. 48030 లీటర్ల సారా ఊటను, 1702 లీటర్ల సారాను, సారా తయారీకి వినియోగించే 580 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నాం. ఇప్పటివరకు రూ.2.57 లక్షల జరిమానా వసూలు చేశాం. బెల్లం సరఫరా చేసే రైతులు 17 మందిని గుర్తించి, 11మందిని అదుపులోకి తీసుకున్నాం. సారా తయారీదారుల్లో మార్పు తేవడానికే బైండోవర్ కేసులు పెడుతున్నాం. తహసీల్దార్ల సమక్షంలో సారా కేసుల్లో 492 మందిని, బెల్లం తయారీదార్లను ఇద్దరిని బైండోవర్ చేశాం. సారా తయారీ ఆపేసి.. గౌరవప్రదంగా జీవించాలని ముందుకొచ్చిన 230 మందిని గుర్తించాం. వీరికి గొర్రెలు, పశువుల పెంపకం, ఆటోలు నడపడం వంటి స్వయం ఉపాధి పనులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంస్థల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతోంది' అని డిప్యూటీ కమిషనర్ వివరించారు. అలాగే ఎక్సైజ్ గ్రామాల్లో ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయిస్తున్నా.. టోల్ ఫ్రీనెంబరు 14405కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కృష్ణకుమార్, సూపరెండెంట్ సుబ్రహ్మణ్యం, నగరి సీఐ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

అయితేనేం.. నిజం దాగదు కదా?

విద్యుదాఘాతంతో బైక్ మెకానిక్ చనిపోతే ప్రమాదంగా చిత్రీకరణ

తమ్ముడు, తండ్రితో కలిసి ఓ మహిళ ఈ పనిచేసినట్లు గుర్తింపు - ముగ్గురినీ అరెస్టు చేసిన పోలీసులు



నిందితుల వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ సాయినాథ్, రూరల్ ఈస్ట్ సీఐ శ్రీనివాసులు

చిత్తూరు రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సినిమాను తలదన్నేలా ఈ సంఘటన జరిగింది. ఓ బైక్ మెకానిక్ విద్యుదాఘాతంతో చనిపోతే.. ప్రమాదంగా చిత్రీకరించారు. చివరకు పోలీసులకు పట్టుబడ్డారు.చిత్తూరు రూరల్ మండలంలోని బీఎన్‌ఆర్ పేట పోలీసు స్టేషన్‌లో మీడియాకు పోలీసులు ఈ ఘటన వివరాలను గురువారం తెలియజేశారు. యాదమరి మండలం పాచిగుంట గ్రామానికి చెందిన కుప్పస్వామి కుమారుడు వెంకటేశులు(25) చిత్తూరు రూరల్ మండలంలోని అనంతాపురం కాంప్లెక్స్ వద్ద బైక్ మెకానిక్ షాపు నడుపుతూ బీఎన్‌ఆర్ పేటలో ఒక గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఈనెల 20వ తేదీన అనంతాపురం చెరువుకట్టపై విగతజీవిగా కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంకటేశులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. మృతిపై మెకానిక్ తల్లి అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టడంతో నిజం బయటపడింది. గుడిపాల మండలం మంచినీళ్లకుంట గ్రామంలో నివాసముంటున్న మాధవి భర్త ఏడు నెలల కిందట చనిపోయాడు. తన భర్త బైక్‌ను రిపేరు చేయాలని ఈనెల 17వ తేదీన మెకానిక్ వెంకటేశులుకు ఆమె ఫోన్ చేసి చెప్పారు. అతను 19వ తేదీన ఇంటికెళ్లి బైక్ రిపేరుచేసి వెళ్లిపోయాడు.అదేరోజు సాయంత్రం 7.30సమయంలో మాధవి మళ్లీ వెంకటేశులుకు ఫోన్‌చేసి.. తన ఇంట్లో కరెంటు లేదని చెప్పడంతో అతనొచ్చి బాగు చేస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు.భయపడిన ఆమె తన తండ్రి రాజా, తమ్ముడు చందుకు విషయం తెలిపింది. ఈ మృతిని ప్రమాదంగా మార్చాలని నిర్ణయించుకున్నారు. వెంకటేశులు వచ్చిన బైక్‌పైనే అతడి మృతదేహాన్ని చందు, మాధవిలు తమ మధ్యలో కూర్చోబెట్టుకుని చిత్తూరురూరల్ మండలంలోని అనంతాపురం చెరువు కట్ట వద్దకొచ్చారు. కనికలమ్మ గుడికి పక్కనే చింతచెట్టు వద్ద మృతదేహాన్ని బైక్‌తో పాటు పడేశారు.వారి వెనుకనే మాధవి తండ్రి రాజా తీసుకొచ్చిన బైక్‌లో ఇళ్లకువెళ్లిపోయారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా నిజం బయటపడింది. బుధవారం ముగ్గురినీ అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, రూరల్ ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, బీఎన్‌ఆర్‌పేట ఇన్‌చార్జ్ ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపారు. కేసు ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసులను, ఐడీ పార్టీని డీఎస్పీ అభినందించారు.

మహిళలు తలదించుకునేలా రోజా వ్యాఖ్యలు

● మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

రామకుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి రోజా టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలపై చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్రంలో మహిళలంతా తలదించుకునేలా ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన రామకుప్పంలో మీడియాతో మాట్లాడుతూ బూతులతో రోజా కొడాలి నానితో పోటీ పడుతోందన్నారు. రోజాతోపాటు కొందరు వైసీపీ నేతల మాటతీరుతో ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటంపై ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ప్రజాతీర్పును అవహేళన చేసేలా రోజా మాట్లాడుతోందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు గాలివాటంలో గెలిచారంటూ జుగుప్సాకర వ్యాఖ్యలు చేస్తున్న రోజా 2014లో వైసీపీ ఎమ్మెల్యేలు అలాగే గెలిచారని భావిస్తోందా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ప్రజాతీర్పును గౌరవించకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని, ప్రకృతి వనరులను దోచుకుతిన్న వైసీపీ నేతలు అధికారం కోల్పోవడంతో పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తూ విచక్షణను విస్మరిస్తున్నారన్నారు. వైసీపీ అరాచక, అవినీతి పాలనతో పాటు రోజా, కొడాలి నాని, వల్లభనేని వంశీ వంటి నేతల నీచమైన మాటలతో వైసీపీ ఎన్నికల్లో ఘోరపరాజయాన్ని మూటగట్టుకుందన్నారు. ఇప్పుడు కూడా వైసీపీ నేతలు బూతులతో విరుచుకుపడుతూ, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అయినా వీటిపై జగన్ స్పందించక పోవడాన్ని చూస్తే అంతా ఆయన డైరెక్షన్‌లోనే జరుగుతోందని తాము భావిస్తున్నామన్నారు. రాజకీయనేతలు హుందాగా ఉండాలని, హుందాగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. వైసీపీ నేతల తీరులో మార్పు రాకుంటే ప్రజలే వారిని పిచ్చికుక్కల్ని కొట్టినట్టు కొడతారని తెలిపారు.

కంపెనీ పెట్టేందుకు ముందుకొచ్చిన ఎన్‌ఆర్‌ఐ



నారా లోకేశ్‌తో శివ

పెనుమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పెనుమూరు మండలం లక్కలపూడివాండ్ల ఊరు సర్పంచ్ నల్లబోతు రామచంద్రనాయుడు మనవడు శివ అమెరికాలోని స్ట్రాటజిక్ సొల్యూషన్స్ అండ్ టెక్నాలజీస్ కార్పొరేషన్ (ఎస్‌ఎస్‌ఏటి) ఏఐ కంపెనీకి సీఈవోగా పనిచేస్తున్నారు. సీఎం చంద్రబాబు పిలుపుతో స్వర్ణాంధ్ర విజన్2047కు అనుగుణంగా తమ సంస్థను ఏపీలో ఏర్పాటు చేయడానికి మంత్రి నారా లోకేశ్‌ను సంప్రదించారు. గురువారం అమరావతి సచివాలయం వద్ద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివిధాలా సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని నల్లబోతు శివ తెలిపారు. త్వరలోనే తన సంస్థ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రితోనూ భేటీ అవుతామని పేర్కొన్నారు.

23 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావ కారణంగా జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 23 మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మండలాలవారీగా.. నగరిలో 10.2, పాలసముద్రంలో 9.4, పూతలపట్టులో 8.2, పెనుమూరులో 7.4, చిత్తూరు రూరల్‌లో 7.2, పెద్దపంజాణి, గంగాధరనెల్లూరు, ఐరాలలో 5.8, కార్వేటినగరంలో 5.6, శ్రీరంగరాజపురం, రొంపిచెర్లలో 5.2, వెదురుకుప్పంలో 5, పలమనేరు, తవణంపల్లెలో 4.8, సోమలలో 4.6, గంగవరంలో 4.4, బంగారుపాళ్యంలో 4.2, యాదమరిలో 3.6, చిత్తూరు అర్బన్, పుంగనూరులో 3, గుడిపాలలో 2.8, నింద్రలో 2.2, పులిచెర్లలో 2 మి.మీ వర్షపాతం నమోదైంది.

అలరించిన దుర్యోధన వధ



తలపడుతున్న దుర్యోధన, భీమ వేషధారులు

సదుం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక బట్టువారిపల్లె కావమ్మగుడి వద్ద నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా గురువారం జరిగిన దుర్యోధన వధ ఘట్టం భక్తులను ఆకట్టుకుంది. తొలుత భాగవతారిణి జ్యోత్స్న దుర్యోధన వధ ఘట్టాన్ని ఆలపించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర నాటక కళామందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్యోధన వధ ఘట్టం నాటకం అలరించింది. కార్యక్రమంలో భాస్కరరెడ్డి ట్రస్టు నిర్వాహకులు పెద్దిరెడ్డి సుధీర్ కుమార్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కార్యనిర్వాహకులు కృష్ణారెడ్డి, మల్ రెడ్డి, చిన్నరామాంజులు, బాబురెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కరరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



ఛీ.. మామిడి!



మామిడితోట మారిందిలా.. - నరికేసిన చెట్లను ట్రాక్టర్‌లో తరలిస్తూ..

● లాభాల్లేక ప్రత్యామ్నాయ పంటలపై రైతుల దృష్టి

చంద్రగిరి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మామిడికి ఈ ఏడాది గిట్టుబాటు ధరల్లేక రైతులు నష్టపోయారు. రేటు మాట అటుంచితే.. ఫ్యాక్టరీలకు తోతాపురి కాయలు తోలేందుకూ ఇబ్బంది పడ్డారు. ట్రాక్టర్లలో కాయలు లోడ్ చేసి.. పల్ప్ ఫ్యాక్టరీల వద్ద రోజుల తరబడి నిరీక్షిస్తూ, మరోవైపు కుళ్లిపోతున్న కాయలు చూసి ఆవేదన చెందారు. ఈ క్రమంలో పలువురు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెడుతున్నారు. గతంలో అన్ని పంటలలో రారాజుగా మామిడి ఉండేది. కొన్నేళ్ల క్రితం మామిడి పంటల ద్వారా అధిక దిగుబడితో రైతులను ఆర్థిక పురోగతిని పెంచింది. ఇక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మామిడి పంటను ప్రోత్సహించాయి. ఇలా జిల్లాలో మామిడి సాగు పెరిగింది. గత కొన్నేళ్లుగా మామిడిలో లాభాలు అంతగా రాలేదు. వచ్చే సంవత్సరమైనా లాభాలు రాకపోతాయా అంటూ .. ఎప్పటికప్పుడు ఎదురు చూస్తూ వచ్చారు. అయితే, ఈ ఏడాది తోతాపురి పంట దిగుబడి గణనీయంగా పెరిగింది. దీంతో పంట విక్రయించలేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. కనీసం గిట్టుబాటు ధర కూడా లేక చాలామంది అప్పుల పాలయ్యారు. ఈ క్రమంలో మామిడి పంటపై ఆశలు వదులుకున్నారు. ఎన్నో ఏళ్లుగా మామిడి చెట్లను కాపాడుకొంటూ వస్తున్న రైతుల్లో.. పలువురు ఇప్పుడు చెట్లను నరికేస్తున్నారు. చంద్రగిరి మండలం ఎం.కొంగరవారిపల్లెకు చెందిన ధనంయజయ నాయుడికి ఏడు ఎకరాలు మామిడి చెట్లున్నాయి. పాశం గోపాల్ నాయుడు మూడు ఎకరాలు, ముంగిలిపట్టుకు చెందిన మునిశేఖర్‌నాయుడు రెండున్నర ఎకరాలలో మామిడి సాగు చేశారు. మామిడిలో లాభాలు లేకపోవడంతో చెట్లను తొలగిస్తున్నారు. వీటి స్థానంలో కొబ్బరి చెట్లు, లేదా అంతర పంటలు, లేక పొట్టేలు.. కోళ్లఫారం, డెయిరీ ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు.

పురుగులు, నకిలీ మందులే కారణం



ఇప్పుడు మామిడి పంట అధిక దిగుబడి వచ్చినా అందులో పురుగులున్నాయి. పంటను నాశనం చేస్తున్నాయి. అనేక రకాల మందులు వాడినా ప్రయోజనం లేదు. దీనికి కారణం నకిలీ మందులే ఎక్కువగా ఉండటం. ఇక్కడ వాతావరణానికి అనుకూలంగా ఉండే.. నిర్వహణ తక్కువ ఉండే పంటలను వేయాలని మామిడి చెట్లను తొలగించాం.

- ధనంజయలునాయుడు, ఎం.కొంగరవారిపల్లె

పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ



క్రీడా సామగ్రి అందిస్తున్న కృష్ణన్, కన్నన్ తదితరులు

కుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కుప్పం పట్టణంలోని షికారీ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు గురువారం మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణన్, 11వ క్లస్టర్ టీడీపీ ఇన్‌చార్జి కన్నన్ రూ.9 వేలు విలువ కలిగిన క్రీడా సామగ్రి వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఈ సామగ్రిని పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, నాయకులు వేలు, తిరుమగళ్, ఆర్ముగం, ఇమ్రాన్, ఇర్ఫాన్, లోకేశ్, మోహన్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



దోమల నివారణకు మందు పిచికారీ చేస్తున్న పారిశుధ్య కార్మికుడు

కుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కుప్పం పురపాలక సంఘం పరిధిలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. కుప్పం పట్టణం పరిధిలోని పలు వార్డుల్లో గురువారం ఉదయం ఆయన మురుగు కాలువలు శుభ్రం చేయించి మొలాథిన్ ఆయిల్‌ను పిచికారీ చేయించారు. వాతావరణం మారిన నేపథ్యంలో వానలు పడుతున్న వేళ దోమలు వృద్ధి చెంది అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా తమ ఇంటి పరసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇళ్లల్లోని చెత్తను మున్సిపల్ వాహనానికి అప్పగించాలని సూచించారు.

పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు



పాఠశాలలో అసంపూర్తి భవనాలను పరిశీలిస్తున్న ఆనందరెడ్డి

రామకుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం చిన్నబల్దారు జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి తెలిపారు. గురువారం ఆయన పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను పరిశీలించారు. ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్లు, వంటగదుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నాడు-నేడులో పనులు చేపట్టిన వారికి రూ.40 లక్షలు బిల్లులు విడుదలైనప్పటికీ పనులు అసంపూర్తిగానే ఉండటంలో ఆంతర్యమేంటని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ప్రధానోపాధ్యాయుడు భూపతిరెడ్డికి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు లక్ష్మీపతి, నందారెడ్డి, వెంకటరెడ్డి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

చౌడేపల్లె, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎముక మజ్జ (బోన్ మ్యారో) వ్యాధితో బాధ పడుతున్న విద్యార్థికి ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. గురువారం స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం నాగరాజరెడ్డి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 476 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి షాహిద్ ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాడని తెలిపారు. గత కొంత కాలంగా విద్యార్థి బోన్‌మ్యారో వ్యాధితో బాధ పడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నాడన్నారు. విద్యార్థి చికిత్సల నిమిత్తం ఉపాధ్యాయుల సహకారంతో రూ20 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

రామలింగ చౌడేశ్వరీదేవికి పాలాభిషేకం

సదుం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక జాండ్రపేటలో వెలసిన రామలింగ చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో గురువారం కలశ స్థాపన, 108 పాల కలశాలతో ఊరేగింపు, అమ్మవారికి పాలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పశువులకు చర్మవ్యాధి నిరోధక టీకాలు

సోమల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పశువులకు ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు సోమల పశుసంవర్థకశాఖ ఏడీ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. గురువారం సోమలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై 11 నుంచి 31వ తేదీ వరకు జరిగే పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముద్ద చర్మ వ్యాధి వచ్చిన తర్వాత పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలని కోరారు.

ఆకట్టుకున్న బకాసుర వధ

సోమల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కందూరు రైతు సేవా కేంద్రం సమీపంలో జరుగుతున్న మహాభారత యజ్ఞం సందర్భంగా గురువారం బకాసురవధ ఘట్టం భక్తులను ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ఉభయదారులు శివప్రసాద్ కుటుంబ సభ్యులు పంచపాండవ విగ్రహాలకు అభిషేక పూజలు చేపట్టారు. అలాగే ఆలయ ధర్మకర్త పి. శ్రీనివాసులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఉభయదారులను సత్కరించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

సోమల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్‌ఐ శివశంకర వాహనదారులకు సూచించారు. గురువారం తిరుపతి-పుంగనూరు రహదారిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం



రమణయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

రొంపిచెర్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రొంపిచెర్లలోని గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి గ్రంథాలయాధికారి టి.రాజుతోపాటు పాఠకులు పూజలు చేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె.ధర్మాచారి, సుదర్శనశర్మ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుడికి పరామర్శ



అల్లాబక్షును పరామర్శిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వరరెడ్డి

రొంపిచెర్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రొంపిచెర్ల పంచాయతీ ముత్యాలమ్మవీధికి చెందిన మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షుడు అల్లాబక్షును గురువారం జడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వరరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌బాషా, కోటా వెంకట్రమణ, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

పాలేటమ్మ జాతరకు శ్రీకారం



ఆలయంలో సమావేశమైన సభ్యులు

సోమల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం నెల్లిమంద పాలేటమ్మ మలి విడత జాతర నిర్వహణకు కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు. గురువారం స్థానిక పాలేటమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈనెల 27న ఎగువపల్లెలో అమ్మవారి ఊరేగింపు, ఆగస్టు 3, 4వ తేదీల్లో మలివిడత ఉత్సవాల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ధర్మకర్త సాకిబండ నరసింహులు తెలిపారు. సమావేశంలో వీవీ రమణ, సాంబశివయ్య, జగన్మోహన్, రమేశ్, శివ పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణుడికి 'అమ్మఒడి' అంత్యక్రియలు



చిత్తూరు రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో స్వామినాథన్(73) అనే పేద బ్రాహ్మణుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య ఉన్నా.. అంత్యక్రియలు నిర్వహించే స్తోమత లేదని అమ్మఒడి నిర్వాహకుడు పద్మనాభనాయుడికి తెలిసింది. ఆయన తన బృందంతో వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



సమావేశంలో ప్రసంగిస్తున్న ఇన్‌చార్జి డీసీవో నారాయణమ్మ

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సమాచార కమిషనర్, సహకార సంఘాల కమిషనర్ అహ్మద్ బాబు ఆదేశాలతో సహకార సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం చిత్తూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ కార్యాలయంలో గురువారం జరిగింది. అధ్యక్షత వహించిన ఇన్‌చార్జి డీసీవో నారాయణమ్మ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు తగిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని చెప్పారు. రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ ఇన్‌స్పెక్టర్లకు సూచనలిచ్చారు.

అభివృద్ధికి చిరునామా.. చంద్రబాబు

● గ్రామాల్లో ముమ్మరంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు'



పుంగనూరు: సింగిరిగుంటలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు



కుప్పం మున్సిపాలిటీలో కరపత్రాలు పంచిపెడుతున్న రాజ్‌కుమార్ తదితరులు



సోమల: కందూరులో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ నేతలు

కుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి చిరునామా అని టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు, కడా సలహా మండలి సభ్యుడు రాజ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23, 24 వార్డుల్లో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి టీడీపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న పథకాలను గురించి ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచిపెట్టారు. బూత్ కన్వీనర్ భరత్, వినయ్, డీకే.కృష్ణ, గోవిందరాజులు, చరణ్ సెంథిల్ పాల్గొన్నారు.

● **కుప్పం రూరల్‌లో:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారంతో ముగిసింది. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, బూత్ ఇన్‌చార్జి బాలు, వినోద్, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బీరప్ప, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

● **శాంతిపురం:** దండికుప్పంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. టీడీపీ మండలాధ్యక్షులు బాష్యం విశ్వనాథనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయ్ కుమార్, రాజేంద్ర, మునిరెడ్డి, రాజేంద్ర, విజయ్ కుమార్, యుగంధర్ రెడ్డి, ఏకాంత్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

● **వి.కోట:** మండల పరిధిలోని నెర్నపల్లె, వి.కోట పంచాయతీ కేంద్రాల్లో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేష్, నాయకులు నాగరాజ్, మహదేవన్, విశ్వనాథ్, వెంకటరమణ, అయాజ్, కృష్ణరాయప్ప, చలపతి, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

● **పుంగనూరు రూరల్:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సింగిరిగుంట గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు గంగాధర్, రామాంజులు, సుబ్బు, అమరేశ్, దామోదర్, గట్టప్ప, ప్రశాంత్, నాగరాజ, ప్రకాశ్, రెడ్డెప్ప, కుమార్, ఓబులేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

● **రామకుప్పం:** మండల పరిధి సాకలకుప్పం గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, పీఏసీఏస్ ఛైర్మన్ మహ్మద్‌రఫీ, వెంకటరెడ్డి, నందారెడ్డి, మురళీమోహన్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

● **సోమల:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు. గురువారం కందూరు, మిట్టపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, టి. శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, సత్యన్న, నౌషాద్, శంకర్ పాల్గొన్నారు.

షాదీమహల్ స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న రాజ్‌కుమార్ తదితరులు

కుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో నూతన షాదీ మహల్ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని గురువారం టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మున్సిపల్ ఏఈ ఆంజనేయులు, సర్వేయర్ సాయి, టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు జాకీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే నూతన షాదీ మహల్ నిర్మాణం కోసం 80 సెంట్ల భూమిని కేటాయించారన్నారు. దీని విలువ రూ.3.55 కోట్లు అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో త్వరలోనే షాదీ మహల్ నిర్మాణం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు అన్సర్, సర్దార్, ఇర్ఫాన్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

బాటగంగమ్మకు అమావాస్య పూజలు



బైరెడ్డిపల్లె, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బైరెడ్డిపల్లెలోని బాటగంగమ్మ ఆలయంలో గురువారం సాయంత్రం అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు నాగేంద్ర అమ్మవారికి అభిషేకం చేసి విశేషాలంకరణ చేపట్టారు. మహిళలు దీపారాధనలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శక్తిమొబైల్ యాప్‌పై అవగాహన

బైరెడ్డిపల్లె, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన శక్తిమొబైల్ యాప్‌పై గురువారం బైరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ పరశురాముడు మహిళలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ పోలీసు సాయం అందించడానికి ఈ యాప్ ఎంతో దోహదపడుతుందన్నారు. సమాచారం అందిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ నుంచి పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని ఎస్‌ఐ వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు, ఆపద సమయంలో మహిళలు యాప్‌ను వినియోగించుకోవచ్చని తెలిపారు.


చౌడేశ్వరీ అమ్మవారికి అభిషేకాలు



చౌడేశ్వరీ అమ్మవారి ఉత్సవం ఊరేగింపు

గుడుపల్లె, జూలై 24(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుండ్లసాగరంలో కొలువైన చౌడేశ్వరీ ఆలయంలో అమావాస్య పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో వేదపండితులు హోమాలు నిర్వహించారు. మహిళలు ఆలయం వద్ద దీపారాధన చేశారు. చౌడేశ్వరీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి మంగళ వాయిద్యాతో ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

చౌడేశ్వరిదేవికి ప్రత్యేకాలంకరణ



రొంపిచెర్ల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దమల్లెల పంచాయతీ నడింపల్లెలోని చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేశారు.

అర్హులకు దీపం గ్యాస్ కనెక్షన్లు



దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్న ఎంపీడీవో కుమార్

శాంతిపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతిఒక్కరికీ దీపం గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. గురువారం రాళ్లబూదుగూరులో లబ్ధిదారులకు దీపం గ్యాస్ కనెక్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ దీపం పథకంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అర్హులు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మణి, బసవరాజు, కుమార్, నారాయణ, రామకృష్ణారెడ్డి, కుమార్, మనోహర్, హెచ్‌పీ గ్యాస్ కంపెనీ ప్రతినిధులు మంజునాథ్, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

గంగవరం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకొని మృతిచెందిన సంఘటన మండలంలోని పత్తికొండ అటవీ ప్రాంతంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పత్తికొండ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు వేలాడుతున్న విషయాన్ని పశువుల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఎలాంటి ఆచూకీ తెలియలేదు. అయితే సమీపంలో కర్ణాటకకు చెందిన కేఏ 07 యస్ 3308 నంబరు గల సూపర్ ఎక్సెల్ లభించింది. దీంతో మృతిచెందిన వ్యక్తి కర్ణాటక వాసిగా ఉండొచ్చని మృతుడి వయస్సు 45-50 సంవత్సరాల లోపు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడని.. ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ ప్రసాద్ కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పకడ్బందీగా బంగారు కుటుంబాల ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

శాంతిపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బంగారు కుటుంబాల ఎంపికలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని టీడీపీ మండలాధ్యక్షులు భాష్యం విశ్వనాథనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం దండికుప్పం గ్రామ సచివాలయంలో పీ-4 పై సమావేశమయ్యారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు కలిసి బంగారు కుటుంబాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27 నుంచి యోగా తరగతులు

చిత్తూరు కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సంతపేట పీఎన్‌సీ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఈనెల 27నుంచి 14 రోజులపాటు సిద్ధ సమాధియోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు నరేంద్రకుమార్ తెలిపారు. రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రాణాయామం, ధ్యానం, యోగాసనాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ పేరు చెప్పి ఆక్రమించారు..!

● గంగవరం ఎంపీపీపై పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

గంగవరం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ భవనానికి స్థలం కావాలని ఆక్రమించి తాను ఇంటి నిర్మాణం చేస్తున్న గంగవరం ఎంపీపీ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితుడు సుబ్బరామయ్య గురువారం ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి కథనం మేరకు.. మండలంలోని గుండుగల్లు దళితవాడకు చెందిన సుబ్బరామయ్యకు పూర్వీకుల నుంచి సంక్రమించిన స్థలం ఉంది. ఈ స్థలంలో అంగన్‌వాడీ భవనం కట్టాలని గతంలో ఎంపీపీ కోరగా.. పదిమందికి ఉపయోగపడుతుందని అంగీకరించారు. అయితే కొన్నాళ్లకు అంగన్‌వాడీ భవనం కట్టకపోగా.. ఎంపీపీ వెంకటరమణ ఏకంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. ఇంటి నిర్మాణం చేపడితే తన ఇంటికి దారి ఉండదని సుబ్బరామయ్య ప్రాధేయపడినా 'ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. ఏ అధికారి దగ్గరకు వెళ్లినా నేను ఎంపీపీని. నన్ను ఎవరూ అడగరు' అంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడు. ఎంపీపీ దౌర్జన్యంపై గత మూడు రోజుల ముందే గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయాడు. తన భూమిని ఆక్రమించి తనపై దౌర్జన్యం చేయడం అన్యాయమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని.. ఎంపీపీ నుంచి తన కుటుంబానికి ప్రాణరక్షణ కల్పించాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ప్రమాదకర చెరువు కట్టలను వెడల్పు చేయిస్తాం

● ఎమ్మెల్యే మురళీ మోహన్



కలికిరిపల్లెవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీ మోహన్

ఐరాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ప్రమాదకరంగా ఉన్న చెరువు కట్టలను గుర్తించి.. వాటిని వెడల్పు చేయిస్తామని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ హామీ ఇచ్చారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కలికిరిపల్లె, ఇరువారంపల్లె, తెల్లగుండ్లపల్లె, పొలకల, నెల్లిమందలపల్లెలో గురువారం పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెల్లగుండల్లపల్లె దళితవాడలో ఓ చిన్నారికి వినికిడి లోపం ఉండటంతో టీటీడీ శ్రవణం ప్రాజెక్టుకు సిఫారసు చేశారు. ఐరాల పీహెచ్‌సీకి మహిళా వైద్యురాలిని నియమించాలని వైద్యాధికారి రెడ్డెప్ప ఎమ్మెల్యేను కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబునాయుడు, నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ వడ్లపాటి గిరిధర్‌బాబు, జడ్పీటీసీ సుచిత్ర, మాజీ జడ్పీటీసీ లత, సింగిల్‌విండో అధ్యక్షుడు శేషాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



గురుకుల పాఠశాలలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న నరసింహ ప్రసాద్

చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 21వ వార్డు పరిధిలో ఉన్న వరిగపల్లె, 6వ వార్డు పరిధిలో ఉన్న సంజయ్ గాంధీ నగర్‌లో పారిశుధ్య పనులు, నీటి సరఫరా తీరును నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహప్రసాద్ పరిశీలించారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ.. పైపులైన్ల లీకేజీ లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సంజయ్‌గాంధీ నగర్‌లోని గురుకుల పాఠశాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్, ఎఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం'



మహిళకు కరపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

పెనుమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని తాటిమాకులపల్లెలో గురువారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, నాయకులు తలారిరెడ్డెప్ప, భాస్కర్, చిరంజీవిరెడ్డి, అశోక్, ప్రసాద్, మోహన్, రఘుపతి, రాజగోపాల్‌నాయుడు, సురేంద్ర, చిన్నబ్బ, రామాంజనేయులు, నాగేంద్ర, చిరంజీవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

శరవేగంగా పుత్తూరు రోడ్డు విస్తరణ పనులు



కలెక్టర్ బంగ్లా వద్ద ప్రహరీ నిర్మాణం

చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): హైరోడ్డు విస్తరణకు సమాంతరంగా చిత్తూరు-పుత్తూరు రోడ్డు విస్తరణ పనులు కూడా నగరంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కలెక్టర్ సుమిత్‌కుమార్ అనుమతితో ఆయన బంగ్లా వద్ద వంద అడుగుల వరకు మార్కింగ్ చేసి, ప్రహరీ నిర్మాణ పనులు చేస్తున్నారు. అలాగే రీడ్స్‌పేట, కొంగారెడ్డిపల్లె తదితర ప్రాంతాల్లోనూ వంద అడుగుల వరకు మార్కింగ్ పనులు చేపట్టారు. ఏసీపీ నాగేంద్ర ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: టీఎన్‌టీయూసీ



వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న యువరాజులు నాయుడు తదితరులు

పూతలపట్టు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి యువరాజులు నాయుడు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని గురువారం పూతలపట్టులో నిర్వహించారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఏడాది ప్రభుత్వ పాలనపై కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, నాయకులు చంద్రబాబు, చిరంజీవి, దుర్గా, రాజేంద్రనాయుడు, ఏకాంబరం, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టమోటా లారీ బోల్తా



బంగారుపాళ్యం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మొగిలి ఘాట్‌లో గురువారం వేకువజామున టమోటా లోడుతో వెళుతున్న ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళుతున్న టమోటా లారీ మొగిలి ఘాట్‌లోకి రాగానే అదుపు తప్పి బోల్తాపడిండి. డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న చంద్రబాబు

● ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



విద్యార్థులకు అందజేసిన విద్యాసామగ్రితో ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

చిత్తూరు సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలోభాగంగా గురువారం స్థానిక నేతలతో కలసి తోటపాళ్యంలో పర్యటించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివంగత చిత్తూరు పార్లమెంటు టీడీపీ మహిళా కార్యదర్శి శ్రీదుర్గ చారిటబుల్ ట్రస్టు ద్వారా తోటపాళ్యం రామకృష్ణ పాఠశాలలోని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, అట్టలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికుల కోరిక మేరకు వినాయక చవితి రోజున తోటపాళ్యం డివిజన్‌కు 25 తోపుడు బండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, కమిషనర్ నరసింహ ప్రసాద్, చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ షణ్ముగం, యూనిట్ ఇన్‌చార్జి చందు, డివిజన్ అధ్యక్షులు డిన్ను, షణ్ముగం, నేతలు రమణ, దుర్గ హరిప్రసాద్, సేటు, శివ తదితరులు పాల్గొన్నారు.

నగరి మున్సిపాలిటీపై విద్యుత్ చార్జీల భారం తగ్గించండి

● అధికారులకు కౌన్సిలర్ల సూచన



కౌన్సిలర్లకు సమాధానమిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

నగరి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీపై విద్యుత్ చార్జీల భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కౌన్సిలర్లు సూచించారు. మున్సిపాలిటీ అత్యవసర సమావేశం చైర్మన్ నీలమేఘం అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ చార్జీలకు రూ.88 లక్షల 83వేల వరకు చెల్లించాలని ప్రతిపాదించడంతో కౌన్సిలర్లు స్పందించారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా ఒక్క నగరిలోనే 170 డైరెక్టు బోర్లున్నాయని డీఈఈ రవీంద్రారెడ్డి తెలిపారు. నగరిలో ఉప్పునీరు, తాగునీరు వేర్వేరుగా సరఫరా చేయడం వల్లే ఇన్ని బోర్లు ఉన్నాయని కౌన్సిలర్ దయానిధి అన్నారు. రోజుకు నిర్ణీత సమయం కేటాయించి నీటిని సరఫరా చేస్తే విద్యుత్ చార్జీలు తగ్గుతాయని, దీనికి కౌన్సిలర్లు సహకరించాలని కమిషనర్ కృష్ణారెడ్డి కోరారు. తమకు తెలియకనే గ్రామసభలు నిర్వహిస్తున్నారని, చెత్తను తొలగించాలని చెప్పినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు వాపోయారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

బయటికొస్తున్న 'వైసీపీ' అవినీతి అనకొండలు

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్

చిత్తూరు సిటీ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ప్రభుత్వ సొమ్మును దోచుకున్న అవినీతి అనకొండలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొన్న బియ్యం.. నిన్న మద్యం.. నేడు క్వార్ట్జ్ కుంభకోణాలు బయటపడ్డాయన్నారు. మాజీ సీఎం జగన్ ఒక్కో ప్రాంతానికి ఒక్కో అవినీతి చక్రవర్తిని తయారుచేసి.. మొత్తం రాష్ట్రాన్నే దోచేశారని పేర్కొన్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ క్వార్ట్జ్‌ను కొల్లగొట్టి కోట్లు దోపిడీ చేశారన్నారు. వైసీపీ నేతల అవినీతిని చూసి ప్రజలు అవాక్కవుతున్నారని తెలియజేశారు.

పీ4పై అవగాహన సదస్సు



సదస్సులో పాల్గొన్న టీడీపీ నాయకులు

నగరి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని 25, 26 వార్డులకు చెందిన సచివాలయంలో పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్టనర్‌షిప్)పై టీడీపీ నాయకులు జ్యోతినాయుడు, గుణశేఖర్‌లు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సచివాలయ ఎడ్యుకేషన్ మురళి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది మురళి, భార్గవి, నవ్య, రజిత, దేవి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జీడీనెల్లూరు అధ్యక్షుడిగా కేశవులు



కేశవులుశెట్టిని సన్మానించిన శివశంకరన్

గంగాధరనెల్లూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య సంఘం జీడీనెల్లూరు అధ్యక్షుడిగా గంగాధరనెల్లూరుకు చెందిన దయాళం కేశవులుశెట్టిని నియమించారు. ఈ మేరకు గురువారం సంఘం నేతలతో కలిసి కేశవులుశెట్టిని సన్మానించి, నియామకపు పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు సల్లా శివశంకరన్ అందజేశారు.

'పేదరిక నిర్మూలనే చంద్రబాబు లక్ష్యం'



ప్రజలకు కరపత్రాలు అందజేసిన టీడీపీ నాయకులు

నింద్ర, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే సీఎం చంద్రబాబు ధ్యేయమని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఆనందరాజు అన్నారు. గురువారం ఆరూరు పంచాయతీలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఏడాదిపాలనపై ప్రజలకు కరపత్రాలను అందజేశారు. నేతలు చిట్టిబాబు నాయుడు, రఘుయాదవ్, రవిరాజు, అంకమరాజు పాల్గొన్నారు.

సారాను సంపూర్ణంగా అరికడదాం

● ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్



వెదురుకుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సారాను సంపూర్ణంగా అరికడదామని, దీనికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ కోరారు. గురువారం కార్వేటినగరం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సారా తయారీ, అమ్మకాలు, రవాణా ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

విద్యను నిర్లక్ష్యం చేయొద్దు



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఈశ్వరనాయుడు, మమత, కల్యాణ్

బంగారుపాళ్యం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విద్యను నిర్లక్ష్యం చేయొద్దని ఈశ్వర్ కళ్యాణ్ అభయా ట్రస్టు నిర్వాహకులు ఈశ్వర్‌నాయుడు, మమత, కల్యాణ్ సూచించారు. గురువారం నల్లంగాడు, శేట్టేరి, తూంపాయనపల్లె, సదకుప్పం, పిడిబికండ్రిగ, మడుపోలూరు, కాటప్పగారిపల్లె, దిగువ ఎద్దులవారిపల్లె, జంబునేరేడుపల్లె, బోడబండ్ల, ఎర్రాండ్లపల్లె, ముంగరమడుగు, జంబువారిపల్లె గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నోట్‌బుక్స్, జామెట్రి బాక్స్‌లను గురువారం వితరణ చేశారు. యూపీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఎంఈవో నాగేశ్వర్‌రావు, నాయకులు బుజ్జినాయుడు, నరేష్‌నాయుడు, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దు: టీడీపీ



పాలసముద్రంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

పాలసముద్రం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వంపై వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని టీడీపీ జిల్లా కార్యదర్శి వాసు నాయుడు అన్నారు. పాలసముద్రం, నరసింహాపురం, టీవీఎన్ఆర్‌పురం గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది ప్రభుత్వ పాలనపై కరపత్రాలను పంపిణీ చేసి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ నాయకులు రాజేంద్రన్, జె.విజయ్‌కుమార్, వాసుయాదవ్, నవీన్, సాంబశివన్, రామచంద్రయాదవ్, లతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీపల్లెలో చెత్త సేకరణ పనుల పరిశీలన



రామాపురంలో వివాదంలోని స్థలాన్ని పరిశీలిస్తున్న డీపీవో సుధాకర రావు

పెనుమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త సేకరణను పంచాయతీ కార్యదర్శులు విధిగా చేయించాలని డీపీవో సుధాకర రావు తెలిపారు. ఐవీఆర్ఎస్‌లో చెత్త సేకరణపై కేసీపల్లె చివర్లో ఉండటంతో కమిషనర్ ఆదేశాలతో గురువారం ఆయన ఆ గ్రామంలో పర్యటించారు. చెత్త సేకరణను పరిశీలించారు. అనంతరం చింతపెంట రామాపురంలో వివాదాస్పద స్థలాన్ని పరిశీలించి.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు.

వంట పాత్రల వితరణ



గంగాధర నెల్లూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తన తండ్రి నాగరాజులు నాయుడు చదువుకున్న తూగుండ్రం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తయారీకి అవసరమైన రూ.15వేల వంటపాత్రలను గురువారం వరత్తూరు పంచాయతీ ఎ.కనికాపురానికి చెందిన టీడీపీ యువనేత, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పొదిలి వినోద్‌నాయుడు వితరణ చేశారు. ఉన్నత చదువులు అభ్యసించాలంటే హైస్కూల్ విద్య టర్నింగ్ పాయింట్ అని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం రాజేంద్రనాయుడు, విద్యా కమిటీ చైర్మన్ కాణిపాకం సుధాకర్, పీహెచ్‌సీ మాజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నరసింహులునాయుడు, నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ ప్రధానకార్యదర్శి నియాజ్‌అలీ, టీచర్లు చంద్రమనాయుడు, దేవరాజులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



విజయపురం దళితవాడలో కరపత్రాలు పంచుతున్న టీడీపీ నాయకులు

విజయపురం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని టీడీపీ సోషియల్ మీడియా నేత కపిల్ తెలిపారు. గురువారం విజయపురం దళితవాడలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. శ్రీహరిపురంలో సురేష్‌రాజు, పన్నూరు ఆదిఆంధ్రవాడలో లక్ష్మయ్యతో కలిసి ఏడాది ప్రభుత్వ పాలనపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. శ్యాముయేలు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



సమావేశంలో ప్రసంగిస్తున్న నారాయణమ్మ

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సమాచార కమిషనర్, సహకార సంఘాల కమిషనర్ అహ్మద్ బాబు ఆదేశాలతో సహకార సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం చిత్తూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ కార్యాలయంలో గురువారం జరిగింది. అధ్యక్షత వహించిన ఇన్‌చార్జి డీసీవో నారాయణమ్మ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు తగిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని చెప్పారు. రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ ఇన్‌స్పెక్టర్లకు సూచనలిచ్చారు.

కుంటలోకి మామిడి ఫ్యాక్టరీ వ్యర్థ జలం

● దుర్గంధం వస్తోందని చుట్టుపక్కల గ్రామస్తుల ఫిర్యాదు



పెనుమూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): బండకింద పల్లె వద్ద ఉన్న 5జి మామిడి ఫ్యాక్టరీ నుంచి వ్యర్థ జలాన్ని సీఆర్‌కండ్రిగ పంచాయతీ బండమీదూరు గ్రామ సమీపంలో ఓ కుంటలో వదిలేస్తున్నారు. దీని వల్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో దుర్గంధం వెదజల్లుతోందని స్థానిక అధికారులకు గ్రామస్తులు తెలిపారు. ఫలితం లేకపోవడంతో తహసీల్దారు శ్రావణ్ కుమార్, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. రైతుల బావుల్లోని నీరు కూడా కలుషితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా..

చెత్త సేకరణ పనుల తనిఖీ

వెదురుకుప్పం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తిరుమలయ్యపల్లెలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ పనులను ఎంపీడీవో పురుషోత్తం గురువారం తనిఖీ చేశారు. స్థానికులకు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

నింద్ర: కావనూరు, శ్రీరామపురం, కొప్పేడులో జరుగుతున్న ఇంటింటి నుంచి చెత్తసేకరణ పనులను ఎంపీడీవో శివప్రసాద్ వర్మ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. ఐవీఆర్ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మార్వీ అరుణాచలం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీవన ఎరువుల వాడకంతో అధిక దిగుబడి

గుడిపాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): జీవన ఎరువుల వాడకంతో అధిక దిగుబడి వస్తుందని రైతులకు జిల్లా వనరుల కేంద్రం అధికారి లక్ష్మీప్రసన్న సూచించారు. గురువారం వసంతాపురం ఆర్ఎస్కేలో జీవన ఎరువుల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో సంగీత, సిబ్బంది శ్రీకాంత్, దీపక్, దేవేంద్ర పాల్గొన్నారు.

ట్రాక్టర్ చోరీపై కేసు నమోదు

గుడిపాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పశుమంద దళితవాడవాసి వినాయకంకు చెందిన ట్రాక్టర్ ఈనెల 22న చోరీకి గురైంది. చుట్టుపక్కల గ్రామాల్లో గాలించినా ఫలితం లేకపోయింది. దాంతో అతను గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

రేపు 'రామాయణం' సౌండ్ అండ్ లైట్ షో

చిత్తూరు కల్చరల్,జూలై24 (ఆంధ్రజ్యోతి): నాగయ్య కళాక్షేత్రంలో శనివారం నటరాజ నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో 'రామాయణం' సౌండ్ అండ్ లైట్ షో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కళాక్షేత్రం నాట్యాచార్యుడు కోడికిషోర్ తెలిపారు. 20మంది కళాకారులతో ప్రదర్శన ఉంటుందన్నారు.

27నుంచి యోగాపై శిక్షణ

చిత్తూరు కల్చరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సంతపేట పీఎస్‌సీ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఈనెల 27నుంచి 14 రోజులపాటు సిద్ధి సమాధి యోగాపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు నరేంద్రకుమార్ తెలిపారు. రోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రాణాయామం, ధ్యానం, యోగాసనాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

పేద బ్రాహ్మణుడికి 'అమ్మఒడి' అంత్యక్రియలు




చిత్తూరు రూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో స్వామినాథన్(73) అనే పేద బ్రాహ్మణుడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆయనకు భార్య ఉన్నా.. అంత్యక్రియలు నిర్వహించే స్తోమత లేదని అమ్మఒడి నిర్వాహకుడు పద్మనాభనాయుడికి తెలిసింది. ఆయన తన బృందంతో వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

'స్వర్ణాంధ్ర'పై వీడియో కాన్ఫరెన్స్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర, పీ-4 సర్వే, ఆర్టీజీఎస్, గ్యాస్ పంపిణీకి సంబంధించిన సమస్యలతోపాటు పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చిత్తూరునుంచి కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరి, సీపీవో శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

వీఎన్ఆర్ జన్మదిన వేడుకలు



చిత్తూరు అర్బన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు వైసీపీ ఇన్‌చార్జి ఎంసీ విజయానందరెడ్డి (వీఎన్ఆర్) జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం నగరంలో ఘనంగా నిర్వహించాయి. నేతలు కేపీ శ్రీధర్, జ్ఞానజగదీష్, శంకరయ్యగుంట అన్ను, ఆను, గాయత్రీదేవి, హరిణీరెడ్డి, అంజలిరెడ్డి, భారతి, నారాయణ,మధురెడ్డి,బాబు, ప్రశాంత్ పాల్గొన్నారు.